క్లుప్తంగా

టెన్త్ ఫలితాల్లో 'లిటిల్ ఫ్లవర్' విద్యార్థుల ప్రతిభ



మలిహ తస్లీమ్ (577 మార్కులు)



ఆయేషా తహ్మీద్ (566 మార్కులు)



ఎస్.పూజిత (564 మార్కులు)

నల్లగొండ : పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటారు. నలుగురు విద్యార్థులు 10 జీపీఏ సాధించగా, 9.8 జీపీఏ ఇద్దరు విద్యార్థులు, 9.7 జీపీఏ ముగ్గురు, 9.5 జీపీఏ ఏడుగురు, 45 మంది విద్యార్థులు 9.0 జీపీఏకి పైగా సాధించి సత్తా చాటారు. అదేవిధంగా సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో మలిహ తస్లీమ్ 600 మార్కులకు గాను 577 మార్కులు, ఆయేషా తహ్మీద్ 566 మార్కులు, ఎస్. పూజిత 564 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. 13 మంది విద్యార్థులు 90 శాతానికి పైగా మార్కులు సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ శాంతామేరీ, కరెస్పాండెంట్ సిస్టర్ రోజ్ లిండ, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ శ్వేత అభినందించారు.

నేడు చెక్కుల పంపిణీ

చిట్యాల : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పట్టణంలోని బీఎస్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పంపిణీ చేయనున్నట్లు చిట్యాల తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

కొనసాగుతున్న వీఓఏల సమ్మె

చండూరు : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం 29వ రోజుకు చేరుకుంది. సమ్మెకు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో వీఓఏల సంఘం మండల అధ్యక్షుడు పడసబోయిన యాదగిరి, అహల్య, పెండ్యాల లలిత, సుగుణ, యాదమ్మ, రాణి, అరుణ, అమత, కవిత, పుష్పకుమారి, సులోచన, మోక్షరాణి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

1104 యూనియన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

కనగల్ : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో 1104 యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మేడే ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటయ్య జెండా ఆవిష్కరించారు. పి శ్రీనివాసులురాంబాబు, ఎండీ ఆయూబ్, అంజల్‌రావు, పి ఎల్లేష్, జగన్మోహన్‌రెడ్డి, హరికుమార్, లింగారెడ్డి, ఎల్లయ్య, పూర్ణచందర్, మల్లారెడ్డి, స్వామి, నాగేష్, శేఖర్, శంకరయ్య, విజయ్‌కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

చండూరు : ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడంపై ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు ఎస్‌సి రంగాచార్యులు రూపొందించిన కరపత్రాలను సోమవారం చండూరులో ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రంగాచార్యులు మాట్లాడుతూ యోగా, ఆహారపు అలవాట్లతో ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. కార్యక్రమంలో యోగాచార్యులు కరుణాకర్, మాదగోని నాగార్జున, నల్ల శ్రీను, మస్న గణేశ్ పాల్గొన్నారు.

ధాన్యాన్ని వెంటనే కాంటా వేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నల్లగొండ : రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటా వేయాలని కోరుతూ సోమవారం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏఓ మోతీలాల్‌కు వినతిపత్రం అందజేశారు. ధాన్యం రవాణాలో లారీల కొరత లేకుండా చూడాలని, తడిసిన, మొలకెత్తిన, రంగుమారిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ముదిరెడ్డి నర్సిరెడ్డి, అలుగుబెల్లి మహేందర్ రెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణ అడ్డుకోవాలి

నల్లగొండ : భూ ఆక్రమణ అడ్డుకోవాలని కోరుతూ త్రిపురారం మండలం కంపాసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని కోమటిగూడెం గ్రామస్తులు సోమవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. కోమటిగూడెంలో సర్వే నంబర్ 275లో ప్రభుత్వ బంచరాయి భూమి ఉందని, దాన్ని గ్రామ శ్మశానవాటికగా 50 సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నామని తెలిపారు. ఈ భూమిని కొందరు ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందించినవారిలో సర్పంచ్, గ్రామస్తులు ఉన్నారు.

ఇరుకు వంతెనలతో ఇక్కట్లు

- శిథిలావస్థకు చేరిన దర్వేశిపురం, దోరెపల్లి వంతెనలు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



దర్వేశిపురం ఆలయ సమీపంలో నిజాం కాలం నాటి ఇరుకు వంతెన



దోరెపల్లి వంతెన

కనగల్ : ఇరుకు వంతెనలతో వాహనదారులు నానా ఇక్కట్లు పడుతున్నారు. దశాబ్దాల క్రితం నిర్మించిన వంతెనలపై నుంచి ప్రయాణించాలంటే నరకం చూస్తున్నారు. మండల పరిధిలోని దర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం సమీపంలో నల్లగొండ-దేవరకొండ ప్రధాన రహదారిలో అయిలేటి వాగుపై నిజాం కాలంలో నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరుకుంది. దీంతోపాటు దోరెపల్లి వంతెనపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా ఉంది. వంతెనకు ఇరువైపులా ఉన్న సిమెంట్ రాళ్లు కూలి ప్రమాదకరంగా తయారైంది. నల్లగొండ నుంచి చండూరుకు వెళ్లే ప్రధాన మార్గం కావడంతో వాహనదారులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఈ వంతెనలపై గుంతల్లో తాత్కాలికంగా సిమెంట్ వేసి పూడ్చివేస్తూ చేతులు దులుపుకుంటున్నారే తప్ప నూతన వంతెనలు నిర్మించడం లేదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రద్దీగా నల్లగొండ- దేవరకొండ ప్రధాన రోడ్డు

నిత్యం వేలాది వాహనాలతో నల్లగొండ-దేవరకొండ, దోరెపల్లి ప్రధాన రహదారులు రద్దీగా ఉంటాయి. ఈ రెండు వంతెనలు ఇరుకుగా ఉండడంతో అవతలి వైపు నుంచి పెద్ద వాహనం వచ్చిందంటే ఇతర వాహనాలు ఆగాల్సిందే. ఈ వంతెనలపై నుంచి నిత్యం వందలాది ట్రాక్టర్ల ద్వారా ఆన్‌లైన్ ఇసుకను తరలిస్తుంటారు.

నీరు నిలిచి, గుంతలు ఏర్పడి...

వర్షం వచ్చినప్పుడల్లా ఈ రెండు వంతెనలపై ఏర్పడిన గుంతల్లో నీరు నిలిచి ప్రమాదకరంగా మారుతున్నాయి. బ్రిడ్జిలు ఇరుకుగా ఉండడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. వర్షాకాలంలో ఈ వంతెనలపై నీరు నిల్వ ఉండి వాహనాలు వచ్చినప్పుడు ప్రయాణికులపై నీరు పడుతుండడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం స్పందించి నల్లగొండ- దేవరకొండ ప్రధాన రహదారిపై, అదేవిధంగా దోరెపల్లి వద్ద నూతన వంతెనలు నిర్మించాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

నివేదిక పంపాం

దర్వేశిపురం, దోరెపల్లి వంతెనల నిర్మాణాలకు అంచనా వ్యయాలను ఉన్నతాధికారులకు నివేదిక పంపాం. వంతెనలు ఇరుకుగా ఉన్న మాట వాస్తవమే. వంతెనపై నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటున్నాం.

– దినేష్‌రెడ్డి ఆర్అండ్‌బీ ఏఈ

ప్రభుత్వం చొరవ తీసుకోవాలి



దర్వేశిపురం కల్లెడపై నిర్మించిన వంతెన పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా తయారైంది. పెద్ద పెద్ద వాహనాలు వచ్చినప్పుడు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ప్రభుత్వం చొరవ తీసుకుని రెండు వరుసల వంతెన నిర్మించాలి. వర్షం వచ్చినప్పుడు వంతెనపై ప్రయాణించే సమయంలో వాహనాలు వస్తే నీరు ప్రయాణికులపై పడుతోంది.

– మహ్మద్ హఫీజ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు, కనగల్

వంతెన ప్రమాదకరంగా ఉంది



దోరెపల్లి వంతెనపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షం వచ్చినప్పుడు నీరు నిలుస్తుంది. భారీ వర్షాలు వచ్చినప్పుడు వంతెన పై నుంచి కూడా నీరు వెళుతుంది. వంతెనకు ఇరువైపులా ఏర్పాటుచేసిన సిమెంట్ రాళ్లు ఉడిపోవడంతో ప్రమాదకరంగా తయారైంది. వంతెనపై ఉన్న మట్టిని ఎప్పటికప్పుడు తీసీవేసి నూతన సిమెంట్ రాళ్లను ఏర్పాటు చేయాలి.

– సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ, పగిడిమర్రి

పేదరిక నిర్మూలనే సీఎం కేసీఆర్ ప్రధాన లక్ష్యం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



మునుగోడులో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

మునుగోడు : రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడమే సీఎం కేసీఆర్ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మునుగోడు మండల కేంద్రంలోని నల్లగొండ రోడ్డులో వంతెన నుంచి రైస్ మిల్లుల వరకు రూ. కోటి 40 లక్షల వ్యయంతో రోడ్డు మరమ్మతు పనులను ఆయన ప్రారంభించారు. అంతకు ముందు మునుగోడు, చండూరు మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీతోపాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్ల మరమ్మతులకు రూ.400 కోట్ల నిధులు మంజూరు చేయించామన్నారు. అంతేకాకుండా మెటల్ రోడ్లను బీటీ రోడ్లుగా మార్చేందుకు అవసరమైన నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి, చండూరు ఎంపీపీ పల్లె కళ్యాణి, జెడ్పీటీసీ కర్నాటి వెంకటేషం, చండూరు, మునుగోడు తహసీల్దార్లు అర్చనారెడ్డి, కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తం రెడ్డి, నాయకులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

క్లబ్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం



రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ క్లబ్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. నల్లగొండ క్లబ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యామిలీ రెస్టారెంట్, బంక్వెట్ హాల్‌ను సోమవారం వారు ప్రారంభించారు. అనంతరం జరిగిన క్లబ్ సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ నల్లగొండ క్లబ్ పట్టణానికి అదనపు ఆకర్షణ అని, క్లబ్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి పరచడం అభినందనీయమని అన్నారు. క్లబ్‌లో స్విమ్మింగ్ పూల్, వాకింగ్ ట్రాక్, జిమ్, గ్రీనరీతో ఆహ్లాదకరమైన వాతావరణం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కౌన్సిలర్ ఊట్కూరి వెంకట్‌రెడ్డి, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ ఎంవీ.గోనారెడ్డి, బండా దామోదర్‌రెడ్డి, సోమగాని శంకర్‌గౌడ్, బొర్ర సుధాకర్, వెంకటనర్సయ్య, ముత్యాల లక్ష్మణ్‌రెడ్డి, సందీప్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదు



మాట్లాడుతున్న ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి

మర్రిగూడ : అధికారులు తమ విధుల పట్ల ఏమాత్రం అలసత్వం వహించినా సహించేది లేదని ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందించడంతోపాటు గ్రామాల అభివృద్ధికి అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. అంతకుముందు వివిధ శాఖల అధికారులు తమ శాఖల నివేదికలు చదివి వినిపిస్తుండగా.. నామాపురం ఎంపీటీసీ ఊరిపక్క సరిత మాట్లాడుతూ తాము అధికార పార్టీలో ఉండి కూడా కనీసం గ్రామానికి రోడ్డు వేయించుకోలేని స్థితిలో ఉన్నామని, అధికారులు చొరవ తీసుకొని గుంతలమయంగా మారిన రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కోరారు. దామరభీమనపల్లి గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆ గ్రామ సర్పంచ్ సహకరించడం లేదని, ఎమ్మెల్యేతో నిధులు మంజూరు చేయిస్తే పనులు చేసేందుకు తీర్మానాలు ఇవ్వడం లేదని ఆ గ్రామ ఎంపీటీసీ చిలువేరు విష్ణు ఆరోపించారు. సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి కలగజేసుకుని.. తాను చేసిన ప్రతి పనికి ఎంపీటీసీ రాద్ధాంతం చేస్తున్నాడని అన్నారు. మండల కేంద్రంలోని 30 పడకల ఆస్పత్రిలో ప్రజలకు సరైన వైద్య సేవలు అందడం లేదని, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు వెంటనే అందించాలని పలువురు ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఎంపీపీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సాక్షిలో ఇటీవల ప్రచురితమైన కథనం చూసైనా వైద్య సిబ్బంది పనితీరులో మార్పు రావాలన్నారు. లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ దంటు జగదీశ్, తహసీల్దార్ తారకరామన్, ఎంపీడీఓ వెంకటేశ్వరావు, సీడీపీఓ లావణ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గంగదేవమ్మ జాతర



భేరీలు మోగిస్తున్న ఎంపీ బడుగుల లింగయ్య

కేతేపల్లి : మండలంలోని భీమారం గ్రామంలో గంగదేవమ్మ జాతరను యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యాదవ మహిళలు పసుపు, కుంకుమలతో అందంగా అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకుని డప్పు, వాయిద్యాలతో ప్రదర్శనగా మూసీ నది ఒడ్డున ఉన్న ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనాల్లో వండిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. ఓ లింగా.. ఓ లింగా అంటూ యాదవ యువకులు భేరీలు తిప్పుతూ సంప్రదాయ రీతిలో నృత్యాలు చేశారు. వేడుకల్లో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ పార్టీ నేత దైద రవీందర్‌లు వేర్వేరుగా పాల్గొని యాదవులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఆలయంలో ప్రత్యే పూజలు చేశారు. వేడుకల్లో కేతేపల్లి ఏపీసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్, స్థానిక సర్పంచ్ బడుగుల శ్రీనివాస్‌యాదవ్, ఎంపీటీసీ బడుగుల రవీందర్, మాజీ సర్పంచ్ బడుగుల బడుగుల కవితనరేందర్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిమట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సొడమ్మ జాతర

కేతేపల్లి మండలంలోని తుంగతుర్తి గ్రామంలో సోమవారం సొడమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భేరీలు మోగించి యాదవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జటంగి వెంకటనర్సయ్య యాదవ్, బడుగుల శేఖర్, రాచకొండ లింగయ్య, కొండ పాపయ్య, లకపాక వెంకన్న, జటంగి సొడయ్య, ఆవుల వేణు, సుమన్‌రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' ప్రారంభం

చిట్యాల : మండల పరిధిలోని చిన్నకాపర్తి గ్రామంలో కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సోమవారం ఎంపీపీ కొలను సునిత వెంకటేష్‌గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయపల్లి వాణి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ ఉప్పరబోయిన అంజమ్మ స్వామి, డాక్టర్ నర్సింహ, బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా సమస్యలు పరిష్కారం

మునుగోడు : కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నర్సింహగౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని సింగారం, రత్తిపల్లి, జమస్థాన్‌పల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులకు నియమాక పత్రాలు అందజేసి మాట్లాడారు. మాజీ ఎంపీపీ పోలగోని సత్యం గౌడ్, నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, పాల్వాయి చెన్నారెడ్డి, కందుల సూర్యప్రకాష్, మేకల ప్రదీప్ రెడ్డి, బొమ్మగాని అనిల్, జాల చందు తదితరులు పాల్గొన్నారు.



నియమాక పత్రం అందజేస్తున్న నర్సింహగౌడ్

కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత తీర్చాలి

కనగల్ : మండల పరిధిలోని బుడుమర్లపల్లి, మార్తినేనిగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు 15 రోజులుగా కాంట్రాక్టర్ లారీలను పంపడం లేదని, అధికారులు స్పందించి లారీల కొరత తీర్చాలని సర్పంచ్‌లు కారింగు పార్వతమ్మజానయ్య గౌడ్, బండమీది రాము, ఎంపీటీసీ యేరేడ్ల సరస్వతిసుధాకర్‌రెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలకు 4 రోజులకు ఒక లారీ వస్తోందని దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కారింగు జానయ్యగౌడ్, ఉప సర్పంచ్ మామిడాల శివ, ఇద్దయ్య, సుధాకర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

కిష్టాపురంలో కొనసాగుతున్న గ్రామస్తుల దీక్షలు

మునుగోడు : మండలంలోని కిష్టాపురం గ్రామంలో ఫార్మా కంపెనీ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామస్తులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు 25వ రోజు కొనసాగాయి. దీక్షలో సోమవారం ఆ గ్రామ కుమ్మరి సంఘం సభ్యులు కూర్చున్నారు. ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేసేవరకు దీక్షలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మా వ్యతిరేఖ కమిటీ కన్వీనర్ భీమనపల్లి సైదులు, అరూరి మాసయ్య, నందిపాటి వెంకన్న, మునుకుంట్ల భూపాల్, అరూరి గోపాల్, కిష్టయ్య, సాయిలు, కృష్ణ, నవీన్, ప్రవీణ్, శివ, కార్తీక్, జయంతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో క్రీడాకారులు సత్తా చాటాలి



నల్లగొండలో క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



నకిరేకల్ : క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



చిట్యాల : పెద్దకాపర్తిలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ సునిత



కేతేపల్లిలో క్రీడలను ప్రారంభిస్తున్న జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : సీఎం కప్ క్రీడా పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో సత్తా చాటి విజేతలుగా నిలవాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని మేకల అభినవ్ ఔట్‌డోర్ స్టేడియంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు మండల స్థాయిలో విజయం సాధించి, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని పేరు ప్రఖ్యాతులు సాధించాలని అన్నారు. గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, డీఆర్‌డీఏ ఏపీడీ శైలజ, పీఈటీలు కవిత, విమల, నాయకులు మారగోని గణేశ్, ఆలకుంట్ల మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

నకిరేకల్ : రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్‌లోని జెడ్పీ హైస్కూల్‌లో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీఎం కప్ క్రీడల్లో మండల స్థాయిలో గెలుపొందిన కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, మహిళలు, పురుషుల జట్లకు మొదటి బహుమతి రూ.10 వేలు, ద్వితీయ బహుమతి రూ.5 వేల చొప్పున చిరుమర్తి చేయూత ఫౌండేషన్ తరపున అందిస్తామని అన్నారు. అనంతరం ఇదే పాఠశాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధన లక్ష్మీనగేష్, తహసీల్దార్ ప్రసాద్‌నాయక్, ఎంపీడీఓ అండాలు, కమిషనర్ బాలాజీ, పంచాయతీ అధికారి నాగలక్ష్మీ, ఎంఈఓ మేకల నాగయ్య, సీఐ రాఘవరావు, హెచ్ఎం పోతుల గోపాల్, పీఈటీలు పాల్గొన్నారు.

కనగల్ : మండల పరిధిలోని బుడుమర్లపల్లి ఆదర్శ పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలను ఎంపీపీ కరీంపాషా, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్ సోమవారం ప్రారంభించారు. వైస్ ఎంపీపీ రాంగిరి శ్రీధర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ సహదేవరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి, ఎంఈఓ రాములు, ఎస్ఐ నాగేష్, సర్పంచ్‌లు కారింగు పార్వతమ్మజానయ్యగౌడ్, నర్సింగ్ సునితాకృష్ణయ్యగౌడ్, ఎంపీటీసీలు సరస్వతిసుధాకర్‌రెడ్డి, మల్లికంటి రాజు, ఉప సర్పంచ్ శివ, కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ అలీ, ఆర్ఐ యాదగిరి పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ): గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే సీఎం కప్-2023 లక్ష్యమని జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి అన్నారు. సోమవారం తిప్పర్తిలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను జెడ్పీ డిప్యూటీ సీఈఓ కాంతమ్మతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. వాలీబాల్ 6, కబడ్డీ 4, ఫుట్‌బాల్ 1, అథ్లెటిక్స్ 4 జట్లు క్రీడల్లో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మిలింగారావు, తహసీల్దార్ కృష్ణయ్య, ఎస్ఐ ప్రవీణ్, డాక్టర్ ప్రదీప్‌కుమార్, ఎంపీఓ నర్సింహస్వామి పాల్గొన్నారు.

చండూరు : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సీఎం కప్-2023 మండల స్థాయి క్రీడలను మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పల్లె కళ్యాణిరవికుమార్, జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, కౌన్సిలర్లు తోకల వెంకన్న, యాదయ్య, మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, భూతరాజు ధశరథ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

చిట్యాల : గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని చిట్యాల ఎంపీపీ కొలను సునిత వెంకటేష్‌గౌడ్ అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను సోమవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి, ఎంపీడీఓ బి.లాజర్, చిట్యాల మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి, ఎస్ఐ నకిరేకంటి ధర్మా, ఎంపీఓ పద్మ, ఆరేగూడెం సర్పంచ్ అర్రూరి లాలమ్మ స్వామి, పీఈటీ రవీందర్ పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండలంలోని వల్లాల ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో సీఎం కప్ క్రీడలను సోమవారం వైస్ ఎంపీపీ కందుల అనితారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ లక్ష్మయ్య, ఎస్ఐ సతీష్, ఎంపీఓ సుధాకర్, వల్లాల ఉపసర్పంచ్ సైదులు, పీఈటీలు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను సోమవారం మండల కేంద్రంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గుండగోని యాదగిరి, మండల ప్రత్యేక అధికారి వెంకయ్య, తహసీల్దార్ సైదులు, ఎస్ఐ సైదాబాబు, సర్పంచ్‌లు స్రవంతి, శేఖర్‌రెడ్డి, పీడీ రామస్వామి, పీఈటీలు నాగమణి, శ్రీదేవి, జ్యోజిరాణి, నరేందర్ తదితరులు ఉన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

కేతేపల్లి : గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. కేతేపల్లిలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ క్రీడల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్, ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్, తహసీల్దారు మధుసూదన్‌రెడ్డి, ఏఓ పురుషోత్తం, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలను సోమవారం ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి ప్రారంభించారు. జెడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి, తహసీల్దార్ తారకరామన్, ఎంపీడీఓ వెంకటేశ్వర్ రావు, సర్పంచ్ నల్ల యాదయ్య, వైఎస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



బౌలింగ్ మిషన్‌ను ప్రారంభిస్తున్న జిల్లా యువజన క్రీడల అధికారి మక్బుల్ అహ్మద్

నల్లగొండ టూటౌన్ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జిల్లా యువజన, క్రీడల అధికారి మక్బుల్ అహ్మద్ అన్నారు. జిల్లా యువజన క్రీడలు, ఫ్రీడమ్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఔట్‌డోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న వేసవి క్రికెట్ శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు. స్టేడియంలో రూ. 1.50 లక్షలతో ఏర్పాటు చేసిన బౌలింగ్ మిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రహీం, డాక్టర్ రాఘవేందర్‌రెడ్డి, డాక్టర్ ప్రవీణ్, శ్రీను, సాగర్, మహేష్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

రెజ్లర్లను వేధిస్తున్న ఎంపీని అరెస్టు చేయాలి



నిరసన తెలియజేస్తున్న ఐద్వా సభ్యులు

నల్లగొండ టౌన్ : మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధిస్తున్నట్లు ఆరోపనలు ఎదుర్కొంటున్న బీజేపీ ఎంపీని వెంటనే అరెస్టు చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సుభాష్ విగ్రహం వద్ద ఐద్వా ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొద్ది రోజులుగా ఢిల్లీలో మహిళా రెజ్లర్లు దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వం స్పందించి రెజ్లర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి, పుష్ప, భార్గవి, వాగ్దేవి, స్వాతి, అనురాధ పాల్గొన్నారు.

17న ఉచితంగా గుండె పరీక్షలు



మాట్లాడుతున్న వైద్య కళాశాల ప్రిన్సిపాల్

నార్కట్‌పల్లి : ఈ నెల 17వ తేదీన నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రిలో గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు కామినేని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రంగరావు, వైద్య కళాశాల మార్కెటింగ్ మేనేజర్ కే.సత్యనారాయణ తెలిపారు. సోమవారం వారు స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. 9491038393 నంబర్‌కు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ఆర్‌బీఎస్, ఈసీజీ, 2డీ ఎకో, కార్డియాలజిస్ట్ కన్సల్టేషన్‌లకు సంబంధించి పరీక్షలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన

శాలిగౌరారం : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై సోమవారం అధికారులకు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి వెంకన్న సీపీఆర్ చేసే విధానాన్ని, బొమ్మపై ప్రయోగాత్మకంగా చేసి చూపించారు.